# Magic Day 22-02-2022

The Department of History in collaboration with the Student Union celebrated Magic day 22-2-22. Students formed in the shape of Numbers.






కళాశాల ఆవరణలో అంకెల హారాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

## అలరించిన అంకెల హారం

**లక్ష్మీపేట, ఫిబ్రవరి 22 :** అరుదుగా వచ్చే ఇలాంటి సంఖ్యలు ప్రజల్ని ఆశ్చర్యానికి గురి చేస్తాయి. 2022 ఫిబ్రవరి 22 ప్రత్యేకతను గుర్తిస్తూ స్థానిక సిద్ధార్థ మహిళ కళాశాల విద్యార్థినులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం కళాశాలలో నోమోర్ టియర్స్ కమిటీ ఆధ్వర్యంలో 22-02-2022 సంఖ్యలను ప్రతిబింబిస్తూ కళాశాల ఆవరణలో అంకెల హారాన్ని నిర్వహించారు. ఈ నెలలో నాలుగు సార్లు ఆది, శని, సోమ, శుక్రవారాలు రావడం, మంగళవారం నాటి తేదీ ఎటు చూసినా రెండు సంఖ్య రావడం అరుదైన విషయమని కళాశాల పిన్సిపాల్ ఎస్.కల్పన తెలిపారు. ప్రతి వందేళ్లకు ఇలా అరుదైన తేదీలు వస్తాయని, తెలుగువారికి సంవత్సరాది ప్రకారం పండుగలు ఉన్నట్లే, ఆంగ్ల సంవత్సరాదిలో అరుదైన తేదీలు ఉంటాయని, దానిలో భాగమే ఈ తేదీ ప్రత్యేకత అన్నారు. చరిత్రలో నిలిచిపోయే ఈ తేదీల్లో ఉన్నవారికి తీపిగుర్తులుగా మిగిలిపోతాయన్నారు. విద్యార్థినులు అంకెలహారం నిర్వహించడం అభినందనీయమని వారిని, ఉపాధ్యాయులను డైరెక్టర్ టి.విజయలక్ష్మి అభినందించారు.